

నోరు లేని మేకల్నే బలి ఇస్తారు.
సింహాల్ని బలివ్వరు, గుర్తుంచుకోండి.
- డా. బిఆర్ అంబేద్కర్


REGD NO : APTEL 16144

# జన స్వరం

పవర్ అక్షరమే ఆయుధం ✍

www.Janaswaram.com



జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్నీ కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.
మా మెయిల్ ఐడి : janaswaramnews@gmail.com
మొబైల్ నెంబర్ : 9642067900



సంపుటి : 2 సంచిక : 102 ఎడిటర్ : నరేష్ సాకే వార సంచిక : 17 - 12 - 2023 పేజీలు : 4


## వైసీపీని ప్రజలు చిత్తు చిత్తుగా ఓడిస్తారు

- జనసేన - టీడీపీ కూటమికి 150 సీట్లు ఖాయం
- ఫ్యాను పార్టీకి పాతిక సీట్లు కూడా రావు
- గెలుపే పరమావధిగా జన సైనికులు కష్టపడి పని చేయాలి
- సర్వేపల్లి, గూడూరు, వెంకటగిరి నియోజక వర్గాల నాయకులు, జనసేన శ్రేణుల ఆత్మీయ సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నాగబాబు



**నెల్లూరు, డిసెంబర్ 16** : వైసీపీ దుర్మార్గ పాలనను అంతమొందించి, రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో తీసుకెళ్లాలంటే జనసేన – టీడీపీల కూటమి గెలవడం చాలా అవసరమని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదల నాగబాబు అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ఆ పార్టీకి పాతిక సీట్లకు మించి రావని చెప్పారు. 150 సీట్లతో జనసేన - టీడీపీ కూటమి ఘన విజయం సాధిస్తుందని... నీతి, నిజాయతీలతో కూడిన పాలన ఎలా ఉంటుందో జనం మరో మూడు నెలల్లో చూస్తారని స్పష్టం. ప్రజల సొమ్ము దోచుకున్న ఏ స్థాయి నాయకుడిని వదిలి పెట్టబోమని, మింగిన ప్రతి రూపాయి వసూలు చేస్తామని అన్నారు. శనివారం నుంచి నాగబాబు ఉమ్మడి నెల్లూరు జిల్లా పర్యటన మొదలైంది. సర్వేపల్లి, గూడూరు, వెంకటగిరి నియోజకవర్గాల ముఖ్యనేతలు, జనసైనికులు, వీరమహిళలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ 'అహంకారంతో విర్రవీగుతున్న వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతోకొంత అభివృద్ధి చేసిన కేసీఆర్ నే ప్రజలు తిరస్కరించారు. అసలు ఏ అభివృద్ధి చేయని వైసీపీని తుక్కు తుక్కుగా ఓడిస్తారు. వైనాట్ 175 అంటున్న వైసీపీ పార్టీకి 25 సీట్లు వస్తే గొప్పే.

**వైసీపీ నేతలది డబ్బు తెచ్చిన అహంకారం :**

వచ్చేది మా ప్రభుత్వమే... ప్రజల ముఖాన డబ్బులు కొడితే ఓట్లు వాళ్లే వేస్తారు అనే అహంకారం వైసీపీ నాయకుల్లో నరనరానా నిండిపోయింది. వైసీపీ విధానాలపై ఎవరైనా ప్రశ్నిస్తే చాలు వాళ్లను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. అక్రమ కేసులు బనాయించి వేధిస్తున్నారు. దీంతో సామాన్యులు వైసీపీ పాలనపై మాట్లాడానికి కూడా భయపడుతున్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుమారుడని నమ్మి ఓట్లు వేసిన ప్రజలు మోసపోయామని మాట్లాడుకుంటున్నారు. సామాన్యుడి నెత్తి మీద కాలు వేసి ఈ ప్రభుత్వం కిందకు తొక్కేస్తోంది. ముఖ్యమంత్రి, మంత్రుల స్థాయి నుంచి చిన్న కార్పొరేటర్ స్థాయి వ్యక్తి కూడా ప్రజలను తీవ్ర ఇబ్బందులు పెడుతున్నాడు. నా స్నేహితుడు తన స్థలాన్ని తాను అమ్ముకోవడానికి కూడా ఒక కార్పొరేటర్ ఇబ్బందులు సృష్టిస్తున్నాడు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీకి ముఖం పగిలేలా ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. ఓటు అనే ఆయుధంతో వాళ్ల అహంకారాన్ని అణిచివేస్తారు.

**ప్రతి ఒక్క ఓటూ విలువైనదే :**

రాష్ట్రంలో వైసీపీకి ధీటుగా నిలబడి పోరాడింది జనసైనికులు, వీరమహిళలే, వీళ్లు పోరాడకపోతే వైసీపీ దురాగతాలు మరింతగా ఉండేవి. ఏ రాజకీయ పార్టీలో అయినా నాయకుల మధ్య అభిప్రాయభేదాలు ఉండటం సహజం. కూర్చొని మాట్లాడుకుంటే పరిష్కారమవుతాయి. జనసేన నాయకులకు ఒకటే చెబుతున్నాం... జనసైనికులు, వీరమహిళలను ఎట్టి పరిస్థితుల్లో దూరం పెటొద్దు. వాళ్లు అధ్యక్షుల వారి భావజాలం, ఆలోచనకు ఆకర్షితులై పార్టీలోకి వచ్చారు. మంచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేద్దామనే ఆలోచనలో ఉన్న వాళ్లు. వాళ్లతో మమేకమై పని చేయండి. ఎన్నికల్లో ప్రతి ఒక్క ఓటు చాలా ముఖ్యం. చాలా మంది నాయకులు తక్కువ ఓట్ల తేడాతోనే ఓడిపోయారు. ఒక్క ఓటు చాలా మార్పు తీసుకొస్తుంది. ఒక్క ఓటు తగ్గినా తీవ్ర పరిణామాలు ఉంటాయి. ఒక దుర్మార్గుడు మనల్ని పాలించవచ్చు. క్రిమినల్స్, దుర్మార్గులకు బుద్ధి చెప్పాలంటే కొత్త వారిని పార్టీలోకి ఆహ్వానించండి. కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి రాష్ట్రంలో దొంగ ఓట్ల నమోదు అంశాన్ని తీసుకెళ్తాం.

## ఒమన్ సుల్తాన్‌తో ప్రధాని మోదీ భేటీ



**ఢిల్లీ, డిసెంబర్ 16 :** ఒమన్ సుల్తాన్ హైతమ్ బిన్ తారిక్ తో ప్రధాని మోదీ ఢిల్లీలో భేటీ అయ్యారు. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం, వాణిజ్యం, పెట్టుబడులు తదితర అంశాలపై చర్చించారు. దేశాధినేత హోదాలో హైతమ్ బిన్ తారిక్ భారత్‌కు రావడం ఇదే తొలిసారి. ''భారత్-ఒమన్ వ్యూహాత్మక భాగస్వామ్యానికి మరింత బలం చేకూరింది. ఒమన్ సుల్తాన్ హైతమ్, ప్రధాని మోదీ మధ్య చర్చలకు దిల్లీలోని హైదరాబాద్ హౌస్ వేదికగా నిలిచింది'' అని భేటీ అనంతరం విదేశాంగశాఖ అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చి ఎక్స్ (ట్విటర్) వేదికగా వెల్లడించారు. ద్వైపాక్షిక సంబంధాలను మెరుగు పరచుకోవడం, భవిష్యత్ ప్రయోజనాల దృష్ట్యా పరస్పర సహకార మార్గాలను అన్వేషించడం తదితర అంశాలపై నేతలిద్దరూ చర్చించినట్లు బాగ్చి తెలిపారు. అంతకుముందు రాష్ట్రపతి భవన్ ప్రాంగణంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ సహా పలువురు కీలక నేతలు సుల్తాన్ హైతమ్‌కు స్వాగతం పలికారు. అనంతరం త్రివిధ దళాల నుంచి హైతమ్ గౌరవ వందనం స్వీకరించారు. ఆయన భారత్ పర్యటన ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాల్లో ఓ మైలురాయిగా నిలుస్తుందని విదేశాంగశాఖ ప్రకటన విడుదల చేసింది. ఇరువురు నేతల మధ్య చర్చలు ఉత్పాదకత దిశగా సాగినట్లు పేర్కొంది. భారత్, ఒమన్ చాలా కాలంగా వ్యూహాత్మక భాగస్వాములుగా కొనసాగుతున్నాయి. వాణిజ్యం, పెట్టుబడుల్లో పరస్పరం సహకరించుకుంటున్నాయి.

## పోలవరంపై బీజేపీ ఫోకస్..

**ఏలూరు, డిసెంబర్ 16** : త్వరలో పోలవరం ప్రాజెక్టును సందర్శిస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి తెలిపారు. ఏలూరులో మీడియాతో మాట్లాడిన ఆమె ప్రతి అభివృద్ధి పనికి కేంద్రం పూర్తిగా సహకరిస్తుందని పేర్కొన్నారు. ఏలూరు జిల్లాలో లక్షకు పైగా ఇళ్లు మంజూరు చేశామన్నారు. కేంద్రం ఇచ్చే నిధులతో జగన్ ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. టీడీపీ హయాంలో అమరావతికి రూ.2500 కోట్లు ఇచ్చామని చెప్పారు. జనసేనతో తమ పొత్తు కొనసాగుతోందని స్పష్టం చేశారు. దొంగ ఓట్లపై ఢిల్లీలో సీఈసీని కలిసి ఫిర్యాదు చేశామని పురంధేశ్వరి తెలిపారు.



## యువగళం ముగింపు సభకు పవన్ కళ్యాణ్ రావడం లేదు

**మంగళగిరి, డిసెంబర్ 18 :** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఈ నెల 18తో ముగియనుంది. ఈ నేపథ్యంలో, భోగాపురం మండలం పోలేపల్లి వద్ద డిసెంబరు 20న యువగళం ముగింపు సభను భారీ ఎత్తున నిర్వహించేందుకు టీడీపీ సన్నద్ధమవుతోంది. ఈ కార్యక్రమానికి చంద్రబాబుతో పాటు జనసేనాని పవన్ కల్యాణ్ కూడా హాజరవుతారని తొలుత ప్రకటించారు. అయితే, యువగళం విజయోత్సవ సభకు పవన్ కల్యాణ్ రావడంలేదని ఏపీ టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు తాజాగా వెల్లడించారు. చంద్రబాబు అరెస్ట్, తదనంతర పరిణామాల నేపథ్యంలో ఉమ్మడి మేనిఫెస్టో సిద్ధంకాలేదని, అందుకునే పవన్ ఈ సభకు హాజరుకావడం లేదని వివరించారు. ఈ సభకు చంద్రబాబు, లోకేశ్, ఇతర టీడీపీ అగ్రనేతలు మాత్రమే హాజరవుతారని అచ్చెన్నాయుడు తెలిపారు. త్వరలోనే పూర్తిస్థాయిలో ఉమ్మడి మేనిఫెస్టోకు రూపకల్పన చేశాక చంద్రబాబు, పవన్ లతో భారీ సభ నిర్వహిస్తామని వెల్లడించారు. కాగా, పోలేపల్లిలో యువగళం ముగింపు సభకు రాష్ట్రం నలుమూలల నుంచి 6 లక్షల మందికి పైగా వస్తారని అంచనా వేస్తున్నామని, ఈ సభ నిర్వహణ కోసం 16 కమిటీలు ఏర్పాటు చేశామని అచ్చెన్నాయుడు తెలిపారు.



## హైదరాబాద్‌కు రానున్న రాష్ట్రపతి ముర్ము..

**హైదరాబాద్, డిసెంబర్ 16 :** శీతాకాలం విడిది కోసం రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము హైదరాబాద్‌కు రానున్నారు. రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము పర్యటన నేపథ్యంలో అధికారులు కాన్వాయ్ రిహార్సల్ నిర్వహించారు. హకీంపేట్ విమానాశ్రయం నుంచి బొల్లారం రాష్ట్రపతి నిలయం, సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ వరకూ కాన్వాయ్‌తో రిహార్సల్ నిర్వహించారు. ఈ నెల18 నుంచి 23 వరుకూ హైదరాబాద్ నుంచి అధికారిక కార్యక్రమాలు కొనసాగించాలని రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము తెలిపారు. ఐదు రోజల పాటు రాష్ట్రపతి హైదరాబాద్‌లోనే ఉండనున్నారు. ఈ నెల 23న రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఢిల్లీకి వెళ్ళనున్నారు.



## తెలంగాణ హైకోర్టుకు ఏపీ సీఐడీ క్షమాపణలు



**హైదరాబాద్, డిసెంబర్ 16** : కఠిన చర్యలు తీసుకోరాదంటూ మధ్యంతర ఉత్తర్వులు ఉన్నప్పటికీ మార్గదర్శి ఎండీ సీహెచ్.శైలజా కిరణ్‌కు వ్యతిరేకంగా లుకౌట్ సర్క్యులర్ (ఎల్వోసీ) జారీ వ్యవహారంపై ఏపీ సీఐడీ అధికారులు శుక్రవారం తెలంగాణ హైకోర్టుకు క్షమాపణ లేఖలను అందజేశారు. మార్గదర్శి ఎండీకి ఎల్వోసీ జారీలో కోర్టు ఉత్తర్వుల పట్ల ఎలాంటి అవిధేయత లేదని పేర్కొంటూ అదనపు డైరెక్టర్ జనరల్ ఎన్.సంజయ్, అదనపు ఎస్పీ ఎస్.రాజశేఖర్‌రావు, డిప్యూటీ ఎస్పీ సీహెచ్.రవికుమార్ వేర్వేరుగా క్షమాపణ లేఖలను అందజేశారు. వాటిని అంగీకరించాలని కోరారు. ఎల్వోసీ జారీ చేసిన విషయంలో మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్, ఆ సంస్థ ఎండీ శైలజా కిరణ్ దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్‌లపై శుక్రవారం జస్టిస్ కె.సురేందర్ విచారణ చేపట్టారు. అధికారులు సమర్పించిన క్షమాపణ లేఖలను సీఐడీ తరఫు న్యాయవాది అందజేశారు. వాటిని పరిశీలించిన న్యాయమూర్తి అఫిడవిట్ దాఖలు చేయకుండా లేఖలు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. క్షమాపణను అఫిడవిట్ రూపంలో దాఖలు చేయాలని సీఐడీ అధికారులను ఆదేశిస్తూ విచారణను ఈనెల 29కి వాయిదా వేశారు.

## అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను జగన్ గాలికొదిలేశారు



**యలమంచిలి, డిసెంబర్ 16** : ముఖ్యమంత్రిగా జగన్ అధికారంలోకి వచ్చాక బీసీ సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్లించారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యాదర్శి నారా లోకేశ్ ఆరోపించారు. ఉమ్మడి విశాఖ జిల్లా యలమంచిలి నియోజకవర్గంలో 224వ రోజు యువగళం పాదయాత్ర కొనసాగుతోంది. పాదయాత్రలో భాగంగా అరబుపాలెంలో బీసీల నాయకులు, అనకాపల్లిలోని బెల్లం తయారీదారులు, గంగాదేవిపేటలో రైతులతో లోకేశ్ సమావేశమయ్యారు. బీసీలపై 26 వేల అక్రమ కేసులు పెట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ''బీసీలపై జగన్ ప్రభుత్వం 26 వేల అక్రమ కేసులు పెట్టింది. మేం అధికారంలోకి వచ్చాక బీసీలకు రక్షణ చట్టం తెస్తాం. ప్రభుత్వ పెద్దల అండతోనే రాష్ట్రంలో గంజాయి సాగు జోరుగా సాగుతోంది. టీడీపీ-జనసేన ప్రభుత్వం అధికారంలోకి రాగానే నల్ల బెల్లంపై ఆంక్షలు తొలగిస్తాం. చెరకు రైతులకు ప్రభుత్వం తరఫున సహకారం అందించి ఆదుకుంటాం. వ్యవసాయ రంగం పూర్తిగా సంక్షభంలో కూరుకుపోయింది. రాష్ట్రవ్యాప్తంగా ఇరిగేషన్ కాల్వల నిర్వహణను పూర్తిగా గాలికొదిలేశారు. అధికారంలోకి రాగానే శారద కాల్వ పూడిక తీయిస్తాం. కాల్వలో నీరు కలుషితం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటాం'' అని చెప్పారు. మంత్రుల వ్యాఖ్యలు దుర్మార్గం మునగపాకలో అంగన్వాడీల శిబిరానికి వెళ్లిన లోకేశ్.. అధికారంలోకి వచ్చాక అంగన్వాడీల డిమాండ్లు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ''బెదిరింపు వ్యాఖ్యలు జగన్ నియంతృత్వ పోకడలకు నిదర్శనం. వాలంటీర్లతో నడిపించుకుంటామని మంత్రులు చెప్పడం దుర్మార్గం. అంగన్వాడీలకు జగన్ ఇచ్చిన హామీలను గాలికొదిలేశారు. అంగన్వాడీల న్యాయ పోరాటానికి తెదేపా అండగా ఉంటుంది'' అని లోకేశ్ భరోసా ఇచ్చారు.

## జీవితం - వి "చిత్రం"




## ఈరోజు పంచాంగం వేళలు

తేదీ : 17 డిసెంబర్ 2023
తిథి : శుద్ధ పంచమి (సా 5.36 వరకు )
నక్షత్రం : శ్రవణం ( తె 4.39 వరకు )
బ్రహ్మముహూర్తం : తె 5.07 నుండి తె 5.55 వరకు
రాహుకాలం : సా 4.19 నుండి 5.41 వరకు
యమగండం : మ 12.13 నుండి 1.35 వరకు
వర్జ్య కాలం : ఉ 8.20 నుండి ఉ 10.01 వరకు

## ఈరోజు నమాజ్ వేళలు

తేదీ : 17 డిసెంబర్ 2023
ఫజర్ : 5.18 ఉదయం
సూర్యోదయం : 6.34 ఉదయం
జొహార్ : 12:10 మధ్యాహ్నం
అసర్ : 3.22 సాయంత్రం
మఘ్రిబ్ : 5.46 సాయంత్రం
ఇష : 7.03 సాయంత్రం







# ధాన్యం అమ్మకాల్లో దగా

* రైతును నిలువునా ముంచుతున్న ప్రభుత్వం
* తేమ పేరుతో ధరలో భారీ కోత
* నిబంధనలతో వేధిస్తున్న యంత్రాంగం
* ప్రైవేటు వ్యాపారులకు అయినకాడికి అమ్ముకుంటున్న అన్నదాతలు



మిగ్ జాం తుపాను రైతును నిండా ముంచింది. వరి కోతలు మొదలైన సమయంలో తుపాను విరుచుకుపడటంతో వరి రైతు నిండా మునిగాడు. దీనికి ప్రభుత్వ నిర్లక్ష్యం కూడా తోడు కావడంతో వరిసాగు రైతుకు భారీ నష్టం వాటిల్లింది. సాగునీరు ముందుగా విడుదల చేయకపోవడంతో డెల్టా రైతులు నెల రోజులు ఆలస్యంగా నాట్లు వేశారు. దీంతో నవంబరు నాటికే పూర్తి కావాల్సిన వరి కోతలు, డిసెంబరు మొదటి వారానికి కూడా పూర్తి కాలేదు. డిసెంబరు మొదటి వారంలో విరుచుకుపడ్డ మిగ్ జాం తుపానుతో వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. వరి పంట వారం పది రోజులు నీటిలో మునిగిపోవడంతో ధాన్యం మొలకెత్తింది. నూర్పిడి చేసిన రైతులు ధాన్యం తడవకుండా కాపాడుకునేందుకు టార్పాలిన్లకు వేలల్లో ఖర్చు చేయాల్సి వచ్చింది. ఇంత చేసినా ధాన్యంలో తేమ శాతం ఎక్కువగా ఉందంటూ మద్దతు ధరలో భారీ కోతలు వేయడం శోచనీయం.

*బోనస్ ఇవ్వకపోగా మద్దతు ధరలో కోత

ప్రపంచ వ్యాప్తంగా బియ్యానికి డిమాండ్ ఏర్పడింది. ధరలు విపరీతంగా పెరగకుండా కేంద్ర ప్రభుత్వం బియ్యం ఎగుమతులు నిషేధించింది. అయితే ధాన్యం పండించిన రైతుకు మాత్రం కనీస మద్దతు ధర దక్కడం లేదు. సాధారణ రకాలకు క్వింటాకు రూ.2183 మద్దతు ధర ఉండగా, కేరళలో అదనంగా క్వింటాకు రూ.780, తమిళనాడులో రూ.75, ఝార్ఖండ్ లో రూ.110 బోనస్ గా ఇస్తున్నాయి. ఇక తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ క్వింటాకు అదనంగా రూ.500 బోనస్ ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చింది. ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ అధికారంలోకి వస్తే రూ.300 ఇస్తామని హామీ ఇచ్చారు. అయితే మన రాష్ట్రంలో మద్దతు ధరలో కూడా 75 కేజీల బస్తాకు రూ.300 కోత పడుతోంది. గోతాలిస్తున్నాం, రవాణా, హమాలీ ఖర్చులు భరిస్తున్నామంటూ గొప్పలు చెప్పుకోవడం తప్ప రైతుకు ప్రయోజనం దక్కడం లేదు. వీటి కోసం ఒక్కో ఎకరాకు అదనంగా రూ.10 వేలు ఇస్తున్నామని వైసీపీ ప్రభుత్వం చెబుతోంది. రైతులకు మాత్రం ధరల రూపంలో బస్తాకు రూ.300 చొప్పున సగటున ఎకరాకు 30 బస్తాల దిగుబడి వచ్చిందని అంచనా వేసినా రూ.9 వేలు నష్టం తప్పడం లేదు.

*తేమ పేరుతో దోపిడీ

ధాన్యం కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం కొన్ని మార్గదర్శకాలు నిర్దేశించింది. ధాన్యంలో 17 శాతం వరకు తేమ ఉండవచ్చని సూచించింది. ఇప్పుడు ఇక్కడ అదనంగా తేమ ఉన్న ఒక్కో శాతానికి కేజీ ధాన్యం చొప్పున కోత వేస్తున్నారు. నెల రోజుల నుంచి ధాన్యం అమ్మేందుకు రైతులు నానా పాట్లు పడుతున్నారు. రైతుకు సకాలంలో గోతాలు ఇవ్వడం లేదు, లారీలు అందుబాటులో పెట్టడం లేదు. మిల్లర్లు చెబితే మాత్రం వెంటనే రైతుల పేరుతో ట్రక్ షీట్ తయారు చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో రైతుల వద్ద నుంచే హమాలీ ఛార్జీలు కూడా వసూలు చేస్తున్నారు. కొనుగోలు చేసిన పొలం వద్ద 19 శాతం తేమ ఉండగా, తీరా మిల్లుకు తీసుకెళితే 22 శాతం తేమ చూపించి 17 శాతంపైన ప్రతి ఒక్క శాతానికి కిలో చొప్పున కోత వేశారు. ఇలా ఒక్కో రైతు బస్తాకు కిలో నుంచి ఐదు కిలోల వరకు నష్టపోతున్నారు. తడిసిన ధాన్యంలో సగటున 25 నుంచి 26 శాతం తేమ నమోదవుతోంది. దీంతో 8 నుంచి 9 కిలోల కోత పడుతోంది. ధాన్యం ఇవ్వకపోతే చెల్లించే మొత్తంలో కోత వేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో 15 శాతం తేమ దాటితే కొనుగోలు చేయడం లేదు. ఈ తేమ కోతలు భరించలేక రైతులు ప్రైవేటు వ్యాపారులకు దక్కిన ధరకు అమ్మేసుకుంటున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు బస్తా రూ.1200 నుంచి 1300లకే వ్యాపారులకు అమ్ముకోవాల్సి వస్తోంది. కోనసీమ జిల్లాలో అయితే కొందరు రైతులు రూ.1000 కే అమ్ముకోవాల్సి వస్తోంది. అంటే 75 కేజీల బస్తాకు ఏకంగా రూ.600పైగా నష్టపోవాల్సిన దుస్థితి నెలకొంది.

*ప్రభుత్వ వైఫల్యం వల్లే పంట మునక

నాలుగేళ్ల నుంచి డ్రెయిన్లలో కనీసం గుర్రపు డెక్క కూడా తొలగించలేదు. కోనసీమ జిల్లాలోని ఉప్పలగుప్పంలో గత ఏడాది రైతులు పంటల విరామం ప్రకటించారు. డ్రెయిన్లలో వరద నీరు వెళ్లడం లేదని అందుకే పంటల విరామం ప్రకటించామని రైతులు ప్రకటించారు. రాచకోడు డ్రెయిన్ శుభ్రం చేయిస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో ఈ ఏడాది వరి సాగు చేసినట్లు రైతులు చెబుతున్నారు. డ్రెయిన్లలో గుర్రపు డెక్క ఏటా తొలగిస్తే వరద నీరు పొలాల నుంచి వెంటనే బయటకు వెళ్లిపోతుంది. నాలుగేళ్లుగా డ్రెయిన్లను నిర్లక్ష్యం చేయడంతో పొలాల్లోని వరద నీటిని బయటకు తోడేందుకు డీజిల్ ఇంజన్లు వాడాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు. దీనికి అదనంగా ఎకరాకు రూ.3

## ఎడిటోరియల్

వేలు ఖర్చవుతోందని చెబుతున్నారు. ఐ.పోలవరం మండలంలోని పెరుమాళ్లరాజుకోడు డ్రెయిన్ 20 మీటర్ల వెడల్పు ఉంటుంది. తూడుతో నిండిపోవడంతో 2 మీటర్లకు కుంచించుకుపోయింది. దీంతో రెండు మండలాల్లోని పొలాల్లో నీరు బయటకు వెళ్లడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మామిడికుదురు మండలంలోనూ ఇదే దుస్థితి నెలకొంది.

*కృష్ణా డెల్టాలోనూ ఇదే తీరు

బాపట్ల జిల్లాలోని బాపట్ల, వేమూరు, భట్టిప్రోలు, నిజాంపట్నం, రేపల్లె, కనగాల, గుళ్లపల్లి ప్రాంతాల్లోనూ వరదనీరు నేటికీ పొలాలను వీడటం లేదు. వరి పంట నీట మునిగి మొలకలెత్తుతోంది. బాపట్ల జిల్లాలో వరద నీటిని తీసుకెళ్లే తుంగభద్ర డ్రెయిన్‌కు 50 చోట్ల గండ్లు పడ్డాయి. వీటిని పూడ్చకపోవడంతో వరదనీరు పొలాలపై పడిందని రైతులు చెబుతున్నారు. ఒక్క వేమూరు నియోజకవర్గంలోనే 60 వేల ఎకరాల్లో వరి పంట నీట మునిగింది. వేమూరు మండలంలో వరి పంటను కొందరు కూలీలతో కోత కోయించారు. ఆ సమయంలో మిగ్ జాం తుపాను విరుచుకుపడింది. పంట మొత్తం నీట మునిగింది. పది రోజులైనా నీరు బయటకు వెళ్లకపోవడంతో ధాన్యం మొలకెత్తిపోయింది. కనీసం 1 శాతం కూడా పంట చేతికి అందే పరిస్థితి లేదు.

*సర్కారు నిర్లక్ష్యం రైతుకు శాపం

వరి రైతులు ధాన్యం అమ్ముకునేందుకు గోతాల కోసం వారాల తరబడి వేచి ఉండాల్సి వస్తోంది. నవంబరు మొదటి వారంలో నూర్పిడి చేసిన రైతుకు నెలాఖరుకు కూడా గోతాలు ఇవ్వకపోవడంతో భారీ నష్టం చవిచూడాల్సి వచ్చింది. ధాన్యం కొనుగోళ్లు చురుగ్గా సాగకపోవడం, గోతాల కొరత, ప్రభుత్వ నిర్లక్ష్యం ఇవన్నీ రైతును నిండా ముంచాయి. రైతులు అడగ్గానే గోతాలు సరఫరా చేసి ధాన్యం కొనుగోలు చేసి ఉంటే నూర్పిడి చేసిన ధాన్యం తడిసేది కాదు. తేమ పేరుతో రైతులను వేధిస్తూ కాలం వెళ్లదీయడంతో నూర్పిడి చేసిన రైతులు కూడా తుపాను భారిన పడ్డారు. ఇక డ్రెయిన్లలో ఏటా తూడు, గుర్రపుడెక్క తొలగించాలి. ఇది ప్రతి సంవత్సరం జరగాల్సిన ప్రక్రియ. కానీ గడచిన నాలుగేళ్లలో డ్రెయిన్లు శుభ్రం చేసేందుకు ప్రభుత్వం నయాపైసా విదల్చ లేదు. దీంతో వరదనీరు పంట పొలాలను వీడటం లేదు. తుపాను పోయి రెండు వారాలవుతున్నా కొన్ని పొలాల్లో ఇంకా వరద నీరు నిలిచే ఉంది. కేవలం ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే పంట నష్టం మరింత పెరిగిందని రైతులు, రైతు సంఘాలు విమర్శిస్తున్నాయి.

## ప్రభుత్వ బాలికల వసతి గృహాలలో తీవ్ర మౌలిక సదుపాయాల కొరత

**అనంతపురం ( జనస్వరం )** : అనంతపురం నగరంలోని స్థానిక ఆదిమూర్తి నగర్ లో గల ప్రభుత్వ బాలికల వసతి గృహాన్ని జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో-ఆర్డినేటర్ శ్రీమతి పెండ్యాల శ్రీలత గారు సందర్శించి అక్కడి పరిస్థితులను వసతి గృహవిద్యార్థులను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వసతి గృహంలో సరైన మౌలిక సదుపాయాలు లేవని అంతేకాకుండా విద్యార్థులకు ప్రతినెలా ఇవ్వవలసిన కాస్మోటిక్స్ చార్జీలు ఇవ్వడం లేదని ఇలా అయితే పేద విద్యార్తులపై ఆర్థిక భారం పడి విద్యను మధ్యలోనే వదిలిపెట్టడానికి ఆస్కారం ఉందని అందువల్ల ప్రభుత్వం ప్రతినెల కాస్మోటిక్స్ చార్జీలు చెల్లించాలని వీటితోపాటు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులు తెలుసుకోవడానికి నెలకు రెండుసార్లు హెల్త్ క్యాంపులు వైద్య నిపుణులతో నిర్వహించ వలసి ఉంటుందని కానీ ప్రస్తుతం హెల్త్ క్యాంపులు జరగడం లేదని ఇక్కడ ఒక చిన్న హాలులోనే 40 మందిదాకా విద్యార్థులను ఉంచుతున్నరని ఇలా ఉంచడం వల్ల విద్యార్థుల ఆరోగ్యాలు దెబ్బతినే ఆస్కారం ఉందని ప్రభుత్వం ఈ శీతాకాలంలో అయినా హెల్త్ క్యాంపులు విధిగా నిర్వహించి విద్యార్థులు సీజనల్ వ్యాధులకు గురికాకుండా



చూసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని వీటితోపాటు ప్రస్తుత ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు ప్రస్తుతం 14వందల రూపాయలు ఇస్తుండగా కనీసం 2వేళ రూపాయలకన్నా పెంచి విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని బాలికల వసతి గృహ పరిసర ప్రాంతాలలో ఆకతాయిల ఆగడాలను అరికట్టేందుకు మహిళా పోలీసులతో ప్రత్యేక దృష్టి పెట్టించి వసతిగృహ ఆవరణలో సీ.సీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## హైదరాబాద్ లోనే.. ఊటీని తలపించే అందాలు..

**హైదరాబాద్, డిసెంబర్ 16** : అలా సరదాగా కశ్మీర్ కు వెళ్లి కనువిందు చేస్తున్న మంచు కొండల అందాలను చూసి ఎంజాయ్ చేయానుకుంటున్నారా? కానీ అక్కడకు వెళ్లే సమయం, డబ్బులు ఎక్కువగా ఖర్చువతుందని ఆలోచిస్తున్నారా? కశ్మీర్ తలపించే అందాలు మన హైదరబాద్ లోనే ఉన్నాయి. అయితే మరి ఇంకెందుకు ఆలస్యం కొండాపూర్ లోని మంచు సోయగంతో అల్లుకున్న "స్నో కింగ్‌డమ్" అతిశీతలమైన మాయాజాలాన్ని అతి తక్కువ బడ్జెట్ తో మీరు థ్రిల్ చేసేయండి. భారతదేశంలోని అతిపెద్ద స్నో థీమ్ ఇండోర్ వినోద కేంద్రం, చెన్నై, ముంబై నగరాలతో పాటు "శరత్ సిటీ క్యాపిటల్ మాల్, కొండాపూర్ లో అలరిస్తోంది.

"స్నో కింగ్‌డమ్" ప్రత్యేకతలు :

మంచు ప్యాలెస్‌లు, మంచుతో కప్పబడిన పర్వతాలు, నల్ల సీల్స్‌తో కూడిన ఓక్ చెట్లు, ధ్రువ ఎలుగు బంట్లు, నిలబడి ఉన్న పెంగ్విన్‌లు, ఇగ్లూలు చూపరులను కనువిందు చేస్తున్నాయి. 32,000 చదరపు అడుగుల విశాల విస్తీర్ణంలో ఉన్న ఈ పార్కులో పర్యాటకులు ఆహ్లాదకరంగా ఎంజాయ్ చేయొచ్చు. ఆహ్లాదకరమైన వాతావరణంలో అనుభవాన్ని, మంచును అనుభవించేలా "స్నో మచ్ ఫన్", "ఇది మీ చేతుల్లో ఉంది" అనే పేటెంట్ క్యాచ్‌ఫ్రేజ్‌లతో, స్నో కింగ్‌డమ్ తన సందేశాన్ని పర్యాటకులకు తెలియజేస్తుంది. పెద్దలకు రూ. 650, పిల్లలకు రూ. 600 టికెట్ ధర చెల్లించి 45 నిమిషాలు.. మంచులో ఆడుకోవడం, హిమపాతం ఆనందాన్ని అనుభవించడం, టోబోగానింగ్, స్నో స్లెడ్డింగ్, స్నో రాక్ క్లైమింగ్, స్నో డ్యాన్స్ ఫ్లోర్‌లో డ్యాన్స్ చేయడం వంటి కార్యక్రమాలలో పాల్గొనాల్గవచ్చు. స్నో కింగ్‌డమ్ రోజుకు 10 సెషన్‌లను, సంవత్సరంలో 365 రోజులు నిర్వహిస్తుంది. స్నో కింగ్‌డమ్ వినోదంలో భాగంగా సీఎస్ఆర్ కార్యక్రమాలలో వెనుకబడిన పిల్లలు, విద్యార్థులకు -8 డిగ్రీల వద్ద మంచును అనుభవించే అవకాశాన్ని కూడా సృష్టిస్తోంది. తద్వారా సమాజంలో మానవ విలువలు, సంప్రదాయాన్ని, కరుణను తిరిగి ఇవ్వడానికి.. పెంపొందించడానికి సంస్థ యొక్క అంకితభావాన్ని ప్రతిబింబిస్తుంది.



## పాల్తేరులో ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం

**పాయకరావుపేట జనస్వరం** : మండలంలోని పాల్తేరులో శనివారం " ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే " కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామ పంచాయతీ సర్పంచ్ గోసల కృష్ణ అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవవరేపు సూర్య చక్రం, జెడ్పిటిసి లంక సూర్యనారాయణ, పాయకరావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ గూటూరు శ్రీనివాసరావు, వైస్ ఎంపిపి పల్లెల మణికంఠ స్వామి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా సభా వేదిక వద్ద లబ్ధిదారుల సంక్షేమ ఫ్లెక్సీ, పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు ప్రసంగించారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలన కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలుచేస్తోన్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఇసరపు సత్యనారాయణ, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు కదా రామకృష్ణ, పాయకరావుపేట




నియోజవర్గ సోషల్ మీడియా కన్వీనర్ కొంకిపూడి రామకృష్ణ , ఎంపిపి స్కూల్ చైర్మన్ దేవవరేపు వాసు, జడ్పీ హై స్కూల్ చైర్మన్ గోనెల సత్తిబాబు, అనిశెట్టి వెంకట సూరి, రాజవరం సర్పంచ్ గోసల రమణ, కందిపూడి సర్పంచ్ పందిరి ధర్మాజీ, అరట్లకోట గ్రామ శాఖ అధ్యక్షుడు తూము రమణ, పంచాయతీ సెక్రెటరీ హుస్సేన్, గ్రామ సచివాలయం సిబ్బంది, వలంటీర్లు, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పాఠశాల విధ్యార్థులకు ఉచితంగా క్రీడా సామగ్రిని అందజేత

**పాయకరావుపేట, జనస్వరం:** యలమంచిలి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కోటిపేట జెడ్ పి హై స్కూల్, సెయింట్ మేరీస్, సెయింట్ ద్యూట్స్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులకు విశాఖ స్టీల్ ప్లాంట్ ఆసుపత్రి అసిస్టెంట్ జనరల్ మేనేజరు డాక్టర్ తాడి ప్రకాష్ రత్నం శనివారం ఉచితంగా క్రీడా సామగ్రిని అందజేశారు. పాఠశాల విద్యార్థులకు అవసరమైన గోల్పోస్ట్స్ నెట్స్, హర్డిల్స్, లాడర్స్, మార్కర్లు, కోన్స్ లను అందించారు. ఈ సంధర్భంగా డాక్టర్ తాడి ప్రకాష్ రత్నం మాట్లాడుతూ... విద్యార్థుల మానసిక, శారీరక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని చెప్పారు. విద్యార్థులు చదువుతోపాటూ ఆటలపోటీల్లోనూ రాణించాలని అన్నారు. ఈ సంధర్భంగా విద్యార్థులకు ఉచితంగా క్రీడా సామగ్రిని అనదజేసిన డాక్టర్ తాడి ప్రకాష్ రత్నంను పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఫుట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి బోదెపు రామకృష్ణ , వ్యాయామ ఉపాధ్యాయులు శేషగిరి, సత్యం బాబు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి కార్యకర్తల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

గూడెం కొత్త వీధి (జనస్వరం) : అంగన్వాడి న్యాయపరమైన సమస్యలను. ప్రభుత్వం పరిష్కారం ఎందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని మాజీ జిల్లా టీఎన్ఎస్ ఫ్ కార్యదర్శి ముక్కలి కళ్యాణి పేర్కొన్నారు. అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి అంగన్వాడీల అరకొర వేతనంతో ఇబ్బందులకు గురి అవుతున్నారని సమాన పనికి సమాన వేతనం అంగన్వాడి కార్యకర్తలకు అందించేలా అధికారులు ప్రజా ప్రతి నిధులు ప్రభుత్వం సొరవసుపాలని మాజీ జిల్లా టీఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి ముక్కల కళ్యాణి ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు సభ్యులు పాల్గొన్నారు.



## క్రీడలతో మానసికోల్లాసం, క్రమ శిక్షణ అలవడుతాయి

**- క్రీడా రంగంలో, సేవా కార్యక్రమాలలోనూ రాణిస్తున్న బి.ఆ ర్.కె.హైస్కూల్ విద్యార్థులు**

**- చదువులో, క్రీడా పోటీలలో రాణిస్తూ.., సేవా గుణాన్ని చాటుకుంటున్నారు.**

**వేటపాలెం జనస్వరం** : క్రీడలతో మానసికోల్లా సం,శారీరక ధృడత్వంతో పా టు, విద్యార్థులలో క్రమశిక్షణ అలవడుతుందని, బి.ఆ ర్.కె. హైస్కూల్ సెక్రటరీ అండ్ కర స్పాండెంట్ బి.రాధాకృష్ణమూర్తి అన్నారు. చదువులో అత్యుత్త మ ర్యాంకులతో, విశేష ప్రతిభ కనబరుస్తూ, సామాజిక, సాం స్కృతిక, సేవా కార్యక్రమాల లోనూ, చురుకుగా పాల్గొంటూ, క్రీడా పోటీలలో రాణిస్తూ, వేట పాలెం మండల పరిధిలోని కొత్త పేట బి.ఆర్.కె హైస్కూల్ విద్యా ర్థులు అందరి మెప్పును పొందు తున్నారు.చదువులో రాణిస్తూ, సేవా గుణాన్ని చాటుకుం టూ., విద్యతోపాటు ఆయా రంగాల లో విశేష ప్రతిభ కనబరుస్తూ, సేవా కార్యక్రమాలలో చురుకు గా పాల్గొంటూ, చదువులోనే కాదు.., సామాజిక సేవా కార్య క్రమాలలోనూ, క్రీడా రంగాలలో నూ, తమకు తామే సాటి అని, కొత్తపేట బి.ఆర్.కె హై స్కూల్ విద్యార్థులు ప్రశంసలు పొందు తున్నారు.ఉమ్మడి ప్రకాశంజిల్లా చిన్నగంజాం మండలంలోని, కడవకుదురు గ్రామంలో జరిగిన జిల్లా స్థాయి క్రాస్ కంట్రీ (పరుగు పందాలు)పోటీలలో, బి ఆర్ కే హైస్కూల్ 8వ తరగతి విద్యార్థి గరికిన అనిల్ కుమార్ జిల్లా స్థా యి పోటీలకు ఎంపికయ్యారు. హైస్కూల్లో జరిగిన అభినందన సభలో జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన గరికిన అనిల్ కుమార్ ను హై స్కూల్ యాజమాన్యం ప్రతినిధులు,ఉపాధ్యాయ,ఉపాధ్యాయేతర సిబ్బంది అభినం దించారు. ఈ సందర్భంగా సెక్ర టరీ అండ్ కరస్పాండెంట్ రాధా కృష్ణమూర్తి మాట్లాడుతూ, క్రీడ లతో శారీరక మానసిక ఉల్లా సం,శారీరక ధృడత్వంతోపాటు, విద్యార్థులలో క్రమశిక్షణ, మం చి నడవడిక అలవర్చుకోవట మే కాకుండా, భవిష్యత్తులో సమాజంలో ఉన్నత స్థాయికి, ఖచ్చితంగా ఎదుగుతారన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు. చదువుతోపాటు, అన్ని రంగా లలో బి.ఆర్. కె. హైస్కూల్ విద్యా ర్థులు రాణించటం, నిజంగా ఆనందంగా ఉందని, ప్రిన్సిపాల్ బి. రాధాకృష్ణమూర్తి అన్నారు. కార్యక్రమంలో హై స్కూల్ యాజమాన్య ప్రతినిధు లు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయే తర సిబ్బంది, విద్యార్థినీ, విద్యా ర్థులు పాల్గొన్నారు.




## మేడిగడ్డపై సిట్టింగ్ జడ్జితో విచారణ.. అన్ని విషయాలు బయటకొస్తాయి..!

ఎన్నికల ముందు నుంచి ఉద్ధృతంగా ప్రచారం చేస్తూ వస్తున్న కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై రేవంత్ రెడ్డి సర్కార్ ఇప్పుడు ప్రత్యేక ఫోకస్ పెట్టింది. మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల్లో జరిగిన డ్యామేజీలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించనున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. శాసన మండలిలో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై ప్రసంగించే సమయంలో సీఎం రేవంత్ రెడ్డి ఈ ప్రకటన చేశారు. మేడిగడ్డ ఎందుకు కుంగిపోయిందో.. ఎందుకు పనికి రాకుండా పోయిందో తెలుసుకుంటామని చెప్పుకొచ్చారు. అసెంబ్లీ సమావేశాలు ముగిశాక సభ్యులందరినీ మేడిగడ్డకు తీసుకెళ్తామని కూడా చెప్పారు. విచారణలో అన్ని విషయాలు బయటకు వస్తాయని.. తీసుకొచ్చేలా దృష్టి సారిస్తామని చెప్పుకొచ్చారు. కాంట్రాక్టులు ఎవరిచ్చారు..? వారి వెనుకున్న మంత్రులు ఎవరు..? ఇందులో అధికారుల పాత్ర ఏంటీ.. ఇలా అన్ని విషయాలను బయటకు తీస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో బీఆర్ఎస్ ప్రభుత్వం భారీ ఎత్తున అవినీతికి పాల్పడిందని.. ఆ ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంగా మారిందని కాంగ్రెస్ పార్టీ తీవ్ర స్థాయిలో ఆరోపణలు



చేసింది. సుమారు లక్ష కోట్ల అవినీతి జరిగిందని.. తాము అధికారంలోకి వచ్చాక ఈ విషయంపై లోతైన విచారణ చేపట్టి.. అన్ని డబ్బులు కక్కిస్తామంటూ రేవంత్ రెడ్డి సహా హస్తం నేతలంతా చెప్పుకొచ్చారు. కాగా.. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్.. ఈ విషయంపై దృష్టి పెట్టినట్టు తెలుస్తోంది.

## బాపట్ల జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అంజిబాబు కృషి ప్రశంసనీయం



**బాపట్ల, డిసెంబర్ 16, జనస్వరం** : దేశ వ్యాప్తంగాను, అన్ని రాష్ట్రాలలోనూ, రోజు రోజుకు కాంగ్రెస్ పార్టీ కి, ప్రజా దరణ పెరుగుతుందని, భవిష్యత్తులో అధికారంలోకి వచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని, బాపట్ల జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి జిల్లా అధ్యక్షులు గంటా అంజిబాబు చేస్తున్న కృషి ప్రశంసనీయమని, కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి జె.డి.శీలం అన్నారు. బాపట్లలో కాంగ్రెస్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు గంటా అంజి బాబు అధ్యక్షతన జరిగిన జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి, కేంద్ర మాజీ మం త్రి జె.డి.శీలం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా స్థాయి విస్తృత సమావేశానికి వచ్చిన స్పందన చూసి హర్షం వ్యక్తం చేస్తూ, కేంద్ర మాజీ మంత్రి జే.డీ.శీలం లో మాట్లాడుతూ, దేశంలో దుర్మార్గమైన మోడీ పాలన, రాష్ట్రంలో జగన్ అరా చక పాలన గతంలో ఎన్నడూ చూడలేదన్నారు. ప్రధానమంత్రి మోడీ ముఖ్యమంత్రి జగన్మోహ న్ రెడ్డి, ఇద్దరూ దొందూ దొందేన ని, అటు మోడీ దేశాన్ని సర్వ నాశనం చేస్తే, ఇటు రాష్ట్రాన్ని జగన్ నాశనం చేస్తున్నారని విమర్శించారు. దుర్మార్గమైన పాలన లో కేంద్ర రాష్ట్రాలు పొత్తుతో ముందుకు సాగుతూ, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయని మండి పడ్డారు. కాంగ్రెస్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు గంటా అంజి బాబు నాయకత్వంలో, ప్రధాన మంత్రిగా ఇందిరాగాంధీ రాజీవ్ గాంధీ లు ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రారంభం ఎలా ఉందో, అలా కనిపిస్తుండటం ఆనందం గా ఉందన్నారు. ఇందిరమ్మ రాజ్యం కావాలంటే, కాంగ్రెస్ రావాల్సిందేనని, తెలంగాణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు చూపిన అభిమానాన్ని ఆంధ్రప్రదేశ్లో కూడా చూపిస్తా రని, రాబోయే ఎన్నికలలో బాపట్ల జిల్లాలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయ మన్న ఆత్మవిశ్వాసాన్ని వ్యక్తం చేశారు. పార్టీని బలోపేతం చేసేందుకు, ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్న బాపట్ల జిల్లా అధ్యక్షులు గంటా అంజిబాబు ను ప్రత్యేకంగా అభినందించా రు. కాంగ్రెస్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు గంటా అంజి బాబు మాట్లాడుతూ, దైవ సమానులై న కాంగ్రెస్ సీనియర్ నేత కేంద్ర మాజీ మంత్రి జే.డీ.శీలం సహాయ సహకారాలతో, కాంగ్రెస్ పా ర్టీని మరింత బలోపేతం చేసి, బాపట్ల జిల్లా పరిధిలో అత్యధిక స్థానాల్లో విజయం సాధించేందు కు కృషి చేస్తానన్నారు. కేంద్రం లోనూ, రాష్ట్రంలోను అరాచక పాలన చేస్తూ, ప్రజా సంక్షేమా న్ని విస్మరించారన్నారు. బాపట్ల జిల్లా కేంద్రమైన బాపట్లలో ఎమ్మెల్యే కోన రఘుపతి రియ ల్ ఎస్టేట్ వ్యాపారుల దగ్గర దండుకుంటున్నారే తప్ప, అభి వృద్ధిని పట్టించుకోవడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే, బాపట్ల జిల్లాను అభివృద్ధి పథంలో నడుపుతామని, ఇందిరమ్మ రాజ్యాన్ని మళ్లీ తెస్తామన్న ఆత్మవిశ్వాసాన్ని వెలిబుచ్చా రు. కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు ప్రణాళికను వివరించారు. సమావేశానికి పెద్ద సంఖ్యలో బాపట్ల జిల్లా వ్యాప్తంగా ఉన్న నియోజకవర్గ ఇన్చార్జిలు, నా యకులు, కార్యకర్తలు పాల్గొ న్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయండి



పాడేరు, జీకే వీధి డిసెంబర్, 16: (జనస్వరం) ఈ నెల 21 వ తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జిల్లాలో పర్యటించే అవకాశముందని, ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయటంలో అందరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం క్యాంపు కార్యాలయం నుండి జిల్లా అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి 21వ తేదీన ఉదయం 11.00 గంటలకు చింతపల్లి చేరుకొని ఆశ్రమ స్కూల్ లో విద్యార్థులకు ట్యాబ్ లు పంపిణీ చేస్తారని అనంతరం డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎటువంటి లోటు పాటులు తలెత్తకుండా అధికారులందరూ విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. హెలిపాడ్, బారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి ఇఇని ఆదేశించారు. రవాణాకు ఆటంకం లేకుండా రాదారిలో కూడా పోలీస్ వారి సూచనల మేరకు బారికేడింగ్, వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేయాలన్నారు. రహదారికి ఇరువైపులా తుప్పలను తొలగించాలని, బ్లీచింగ్ జల్లి సభా వేదిక పరిసరాలు పరిశుభ్రం చేయాలని పంచాయతి అధికారిని ఆదేశించారు. సభాస్థలిలో ఎగుడు దిగుడులు లేకుండా మైదానాన్ని తీర్చిదిద్దాలని గిరిజన సంక్షేమ శాఖ ఇంజినీరింగ్ అధికారులను, పాటశాల సుందరీకరణను విద్యాశాఖ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు చేపట్టాలని ఆదేశించారు. ఇప్పటి వరకు నాలుగు లక్షల ఎకరాలకు అటవీ హక్కు పత్రాలు మంజూరు చేయటం జరిగిందని, మరో 500 మందికి హక్కు పత్రాలు ముఖ్యమంత్రి చేతులమీదుగా అందించటానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సుమారు పది వేల మంది ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున వారికి నీటి కొరత లేకుండా నీటి సరఫరా చేయాలని ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి సంబంధించి ఉన్నత స్థాయి అధికారులను నోడల్ అధికారులగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జేసి శివశ్రీనివాసు, ఐటిడీఏ పిఒ వి. అభిషేక్, ఎఎస్పి ప్రతాప్ శివ కిషోర్, డిఆర్డిఎ పిడి మురళి, గిరిజన సంక్షేమ శాఖ, ఆర్ అండ్ బి ఇంజినీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్య పరిష్కరించడంలో వైకాపా వైఫల్యం

**చింతపల్లి డిసెంబర్ 16 (జనస్వరం)** : త్రాగునీటి సమస్య పరిష్కరించడంలో వైకాపా ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఎర్రబొమ్మల ఎంపిటిసి సభ్యుడు సెగ్గే సత్తిబాబు అన్నారు. మండలంలోని ఎర్రబొమ్మల పంచాయతీ ఎర్రబంధ, కొండవంచల గ్రామాలలో నీటి సమస్య పై శనివారం ఆయన మాట్లాడుతూ ఎర్రబంద గ్రామంలో నీటి సమస్య కోసం మోటారు మరమ్మత్తుకు గురి అయిందని, దీంతో గ్రామస్తులు నీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ సమస్య పై స్థానిక సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి కానీ, అదే క్రమంలో ఎంపీపీ, గ్రామీణ నీటి పారుదల శాఖ ఏఈ లకు తెలియ జేసినా ఏ ఒక్కరూ పటించుకోలేదని ఆయన ఆరోపించారు. గత్యంతరం లేని గిరిజనులు ఊట నీరు తెచ్చుకుని త్రాగడం వలన అనారోగ్యాల (జ్వరం, దగ్గు, జలుబు) బారిన పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజులలో ఈ సమస్య పరిస్కరించక పోతే



ఎర్రబంద, కొండవంచల గ్రామస్తులతో ఆందోళన చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు.

## సీఎం సభకు తరలివచ్చే ప్రజలకు సౌకర్యాలు కల్పన

**చింతపల్లి డిసెంబర్ 16 (జనస్వరం)** : ఈనెల 21న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చింతపల్లి రాకను సందర్భంగా సీఎం సభకు తరలివచ్చే మారుమూల గిరిజన ప్రజలకు అధికారులు అన్ని సౌకర్యాలు కల్పించాలని పాడేరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి అభిషేక్, చింతపల్లి డివిజనల్ అదనపు ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలు ఇచ్చారు. శనివారం చింతపల్లి పర్యటనకు విచ్చేసిన పాడేరు ప్రాజెక్టు అధికారి అభిషేక్, చింతపల్లి డివిజనల్ అదనపు ఎస్పీ ప్రతాప్ శివకిషత్ సంయుక్తంగా మండల స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి సీఎం పర్యటన పై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సభకు తరలివచ్చే గిరి గ్రామాల ప్రజలకు ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్త చర్యగా అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇతర శాఖల ఉన్నతాధికారుల తోపాటు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## పడకేసిన 108 వాహనాలు

**చింతపల్లి డిసెంబర్ 16 (జనస్వరం)** : అల్లూరి ఏజెన్సీలో అంతంత మాత్రంగా వైద్య సేవలు అందిస్తున్న 108 అంబులెన్స్ లు పడకేశాయి. ఈ తరుణంలో గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో మన్యంలో వైద్య సేవలు సక్రమంగా అందించే దిశగా తీసుకున్న నిర్ణయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు. గత రెండేళ్ల నుండి మండలంలోని 108 వాహనాలు మరమ్మత్తులకు గురై తుప్పలలో దర్శనమిస్తున్నాయి. మరమ్మతులకు గురైన 108 వాహనాలను మరమ్మత్తులు చేపట్టి వినియోగిస్తే అత్యవసర సమయాలలో గిరి గ్రామాల రోగులను ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించేందుకు ఉపయోగం ఉంటుంది. రోడ్డు ప్రమాదాలలో గాయపడిన క్షతగాత్రులను మండలానికి ఒక 108 అంబులెన్స్ మాత్రమే ఉండటం వలన అత్యవసర



సమయాలలో అందుబాటులోకి రాని దుస్థితి నెలకొంది. వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు స్పందించి మరమ్మతులకు గురైన 108 వాహనాలను మరమ్మత్తు పనులు చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## పరమపదించిన ప్రసాద్ బాబు పాస్టర్

**జీకే వీధి డిసెంబర్ 16(జనస్వరం) : జీ** కే వీధి మండలం సంకాడ యూసీఐఎం చర్చ్ పాస్టర్, ఫెలోషిప్ అధ్యక్షులు ప్రసాద్ బాబు పరమపదించారు. ఆయన హఠాన్మరణంతో దైవజనులు ఖిన్నులయ్యారు. ఎన్నడూ ప్రశాంతంగా ఉంటూ నిత్యం ప్రజా శ్రేయస్సు కోసం పరితపించే ప్రసాద్ బాబు శుక్రవారం అర్ధరాత్రి తీవ్ర అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన తుది శ్వాస విడిచినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఆయన మరణ వార్త మన్య ప్రాంతంలో ధావనలంలా వ్యాపించింది. ప్రతి ఒక్కరిని ఎంతో ఆప్యాయంగా పలకరించే ప్రసాద్ బాబు ఇక లేరన్న వార్త విన్న ప్రతి ఒక్కరూ బాధాతప్త హృదయంతో ప్రసాద్ బాబు ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నారు. ఆయన పార్థివ దేహానికి పలువురు నివాళులర్పించారు. కుటుంబ సభ్యులు మనో నిబ్బరంతో ఉండాలని, పార్థివ దేహాన్ని సందర్శించిన ప్రతి ఒక్కరూ ఆ కుటుంబ సభ్యులను ఓదార్చారు. హఠాన్మరణం చెందిన ప్రసాద్ బాబు గడచిన మూడు దశాబ్దాలకు పైగా మన్య ప్రాంతంలో యేసు క్రీస్తు పరిచర్య చేస్తూ ఎంతో మందిని దైవ మార్గంలో సేవకులుగా తయారు చేసి మనసున్న మారాజుగా పేరు తెచ్చుకున్నారు. ఆయన పార్థివ దేహానికి కుటుంబ సభ్యులు, అశేషంగా తరలివచ్చిన. దైవ జనులు అభిమానుల అశ్రు నయనాల మధ్య అంత్య క్రియలు ముగిశాయి.



## రాబోవు పాడేరు అసెంబ్లీ స్థానాలకు అన్ని పార్టీలకు రెబల్స్ బెడద తప్పదా

**గూడెం కొత్త వీధి (జనస్వరం)** : రాబోవు పాడేరు అసెంబ్లీ స్థానానికి పోటీపెరగనుందా పార్టీ అభ్యర్థుల గెలుపు కత్తిమీద సామేనా. పార్టీలకు రెబల్స్ బెడద పెరుగుతుంది.అని బోండ్ల చిరంజీవి వాఖ్యనించారు పార్టీ రెబల్ అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థుల సంఖ్య అధికంగా ఉండబోతుంది ముఖ్యకారణం ప్రభుత్వాలు పద్ధతులు వారు అమలుచేస్తున్న విధానాలు వలన జనాలలో వ్యతిరేకత అని చెప్పొచ్చు దేనినైనా సహించవచ్చు కాని జనాలకు నమ్మక ద్రోహాన్ని సహించ లేకపోతున్నారు ఉద్యోగ ఉపాది వంటి తదితర అంశాలు యువత సహనం పై దెబ్బకొట్టింది అప్లై చేసుకోవడానికి నోటిఫికేషన్ లేదు. చదువుకున్న బ్రతకడానికి ఉద్యోగం రాదు ఎటు చూసినా రాజకీయా నోటిఫికేషన్ మాత్రమే కనబడుతుంది. ప్రజసామ్య వ్యవస్థలో ఓటు కలిగిన ప్రతి పౌరుడు పోటీచేసే అవకాశం వున్నందున సమాజంలో జరుగుతున్న అవక తవకలు ఒడిదుడుకులు చూసి చలించి పోయిన ప్రతి పౌరుడు పోటీ చెయ్యాలి అనే ఆలోచనతో వున్నారు. చెప్పుకోలేరు కాని సొంత పార్టీలలోనే పొంతన లేకుందుట దినికి అంతటికి కారణం కుటుంబ రాజకీయాలూ నడపడం తల్లికి పదవి. పెళ్ళాంకి పదవి చెల్లికి పదవి. అక్కకి పదవి అన్నకు పదవి అంటూ ఉద్యోగాల్లో వాటాలు ఇంద్రభవనం లాంటి కోటలు ఇన్ని మీరే అనుభవిస్తుంటే వీరికి ఓటు వేసిన సామాన్యుడు వండుకొడానికి కుండలేక. వుండడానికి ఇల్లు లేక పెదవాడిగానే మిగిలిపోవాలా. పోటీచేసి పదవులు అనుభవించిన వారికే మళ్ళీ టిక్కెట్లు కావాలా అని చిరంజీవి ప్రశ్నించారు. పోటిచెయ్యడానికి చేయడానికి పార్టీ టిక్కెట్లే అక్కర్లేదు ప్రజలకు మంచి చెయ్యాలనే ఆలోచన వున్నవారు రాజకీయాల్లోకి రావాలనికోవడం తప్పులేదు అదే తరుణం లో ప్రభుత్వాలు అనుకున్నవి నెరవేర్చకపోతే యువత ఉద్యమాలు కూడా చెయ్యాల్సిన అవచరం వున్నది. వాటిద్వారానే సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది 2024 లో ఎమ్మెల్యే ఎంపీలు గా పోటీపడే ప్రతి యువకులు మంచి విది విధానాలతో ముందడుగు వెయ్యాలి బడుగు బలహీనవర్గాలు వారు కూడా రాజకీయం చెయ్యగలం అని నిరూపించాలి. సమాజంలో ఎవరైతే వెనుక బడిన వారుగా కులవివక్షకు గురికబడుతున్నారో వారి నుండి కూడ నాయకులు ఉద్యమ కారులు పుట్టుకు రావాలి. లేదా రాబోవు రోజుల్లో పెదవారిపట్ల పెత్తం దారుల జులుం కొనసాగిస్తారు. కనిపించక పోయిన ఇప్పటికే సమాజంలో ఎక్కువ. తక్కువ అనే బావన లోలోపల నడుస్తావుంది దానిని ఎదుర్కొనక పోతే రేపు అనే నాడు అది బయటకొచ్చి ఇంకొంత మందికి గజ్జిల వ్యాపిస్తుంది. కానుక తాము చేస్తున్నా వృత్తి ఏదైనా సమాజంలలో ప్రతి ఒక్కరూ గౌరవించిబడాలి. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదం తో ఆదివాసీ సమాజ స్థాపన కొరకు ఆలోచించే వారందరూ 2024 ఎలక్షన్ లో అధికార మద్దం ఎక్కిన వారి గుండెల్లో రైళ్ళు పరిగెట్టించాలి అని ఆదివాసీ మేధావుల వేదిక రాష్ట్ర కార్యదర్శి బోండ్ల చిరంజీవి పిలుపు నిచ్చారు.



## జగన్ రెడ్డి వాగ్ధానం అమలుచేసేలా 'మనసు మార్చు గోవిందా'

**రేణిగుంట (జనస్వరం)** : ఏపీ అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ 5వ రోజు నిరసన సమ్మె రేణిగుంట మంచినీళ్ళ గుంట పాత ఎమ్మార్వో ఆఫీస్ శిబిరం వద్ద అంగన్వాడి కార్యకర్తలు వినూత్న రీతిలో 'నల్ల రిబ్బన్లు కళ్ళకు గంతలు' కట్టుకొని చేతులెత్తి దండం పెట్టి శనివారం నాడు శిబిరం దద్దరిల్లేలా 'గోవింద నామం నినాదాలు' చేశారు. అంగన్వాడీలకు కనీస వేతనం 26వేల రూపాయలు ఇప్పించు గోవిందా! సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి ఇప్పించు గోవిందా! ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వాగ్ధానం అమలు చేశాల 'మనసు మార్చు గోవిందా' అంగన్వాడి మహిళలకు ఇచ్చిన మాట తప్పితే జగన్ ఇంటికి గోవిందా.. గోవిందా! అంటూ శిబిరం దద్దరిల్లేలా నినాదాలు చేశారు. అనంతరం పిడిఎఫ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ షాబ్జి మృతికి సంతాప సభ నిర్వహించి అంగన్వాడి మహిళలు నివాళి అర్పించారు. అనంతరం రేణిగుంటలో అంగన్వాడి సమ్మె చేస్తున్న సుమారు 250 మందికి పైగా శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం




పార్టీ ఇంచార్జ్ బొజ్జల సుదీర్ రెడ్డి ఆదేశాలు మేరకు రేణిగుంట తెలుగుదేశం పార్టీ నాయకులు మధ్యాహ్నం 'అన్నదానం కార్యక్రమం' చేపట్టి మహిళలందరికీ భోజనాలు పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు మునిచంద్ర రెడ్డి, పట్టణ అధ్యక్షులు మహబూబ్ బాషా, క్లస్టర్ ఇంచార్జి పుష్పనాధన్, మురళి,రవి సిఐటియు రేణిగుంట మండల కార్యదర్శి కె. హరినాథ్, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ప్రాజెక్టు అధ్యక్షురాలు ధనమ్మ, ఐ ఎఫ్ టి యు కార్యదర్శి రాధమ్మ, అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ మినీ సెంటర్ కార్యకర్తలు ఈ నిరసన సమ్మెలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలన

**చింతపల్లి (జనస్వరం)** : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాకను పురస్కరించుకొని ఏర్పాటు చేయవలసిన సమావేశంకు సంబంధించి ఏర్పాట్లను పాడేరు ఐ టి డి ఏ ప్రాజెక్టు అధికారి వి అభిషేక్ శనివారం పరిశీలించారు. ఈనెల 21న ముఖ్యమంత్రి చింతపల్లి పర్యటన ఖరారు కావడంతో అధికారులు ఏర్పాట్లపై దృష్టి సారించారు. ఈ క్రమంలో శుక్రవారం అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పాడేరు శాసన సభ్యురాలు భాగ్యలక్ష్మి తో కలిసి స్థానిక డిగ్రీ కళాశాల మైదానాన్ని, ఎకో పల్పింగ్ యూనిట్, కాఫీ క్యూరింగ్ కేంద్రం, గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత వసతి గృహ పాఠశాల తదితర ప్రదేశాలను పరిశీలించారు. అదే క్రమంలో శనివారం ఐటీడీఏ పీవో అభిషేక్ స్థానిక ఏ ఎస్ పి ప్రతాప్ శివ కిషోర్, వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి ఏర్పాట్లలో భాగంగా హెలిపాడ్ స్థల పరిశీలన, స్టేజ్ ఏర్పాటు చేయు స్థలాలను



పరిశీలన చేసి సంబంధిత అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఈఈ డివిఆర్ ఎం రాజు, డి ఎల్ పి ఓ పి ఎస్ కుమార్, ఎంపీడీవో ఆశాజ్యోతి, తహశీల్దార్ లచ్చపాత్రుడు, ఏటిడబ్ల్యూఓ బలిరెడ్డి జయ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పాత ఐరన్ షాపులో భారీ ప్రేలుడు.. ఒకరు మృతి

**అన్నవరం (జనస్వరం)** : అన్నవరం గ్రామ శివారు కొత్తపేటలో ఓ పాత ఇనుప కొట్టు షాపులో శనివారం సాయంత్రం భారీ పేలుడు సంభవించి ఒక యువకుడు అక్కడికక్కడే మృతిచెందాడు. గ్రామంలోని ఓ రెసిడెన్సీ సమీపంలోగల పాత ఇనుము సామన్ల షాపులో భారీ శబ్దం వచ్చి పేలడంతో ఈ దుర్ఘటన సంభవించింది. ఈ సంఘటనలో కోటిపల్లి లక్ష్మణ్ అలియాస్ లచ్చి బాబు (22) అక్కడికక్కడే మృతి చెందినట్లు అన్నవరం పోలీసులు తెలిపారు. మృతుడు తొండంగి మండలం రావికంపాడు చెందిన వ్యక్తిగా పోలీసులు నిర్ధారించారు. సంఘటన సమాచారం అందిన వెంటనే తుని సమీపంలో ఉన్న 108 వాహనం హుటా హుటిన చేరుకున్న కొద్ది సమయం లోనే మృతి చెందాడు. అన్నవరం ఎస్సై వి కిషోర్ సంఘటన ప్రాంతానికి చేరుకుని పరిసర ప్రాంత వాసుల్ని షాపు యజమానిని అందులో పనిచేసి వ్యక్తులను మృతి సంఘటన కారణం వివరాలను అడిగి తెలుసుకుంటున్నారు.సిసి కెమెరా లు ఉన్న సంఘటన తదుపరి యజమాని తమ్ముడు సతీష్ వైర్లు కట్ చేసిఉన్నట్లు క్రైమ్ పోలీసులు నిర్ధారించుకున్నారు.బాంబు ప్రేలుడు శబ్దం దాటికి నివాసపు ఇల్లు కూడా ప్రకంపనలు వచ్చాయని అలాగే వెనువెంటనే మంటలు వ్యాప్తిచెందాయని



పరిసరప్రాంత నివాసపు మహిళలు పోలీసులదృష్టికి తీసుకువచ్చారు. మృతి సంఘటనకు బాంబు ప్రేలిందా లేదా సిలెండర్ ప్రేలిందా లేదా మరేదైనా కారణమా అన్నది పోలీసులు నిర్ధారణకు రాలేకపోతున్నట్లు సమాచారం. సాక్షుల ప్రక్రియ పూర్తికాకపోవడం తోడు రాత్రి 8.30 గంటల సమయమైనా మృతుడి శవపంచనామాకు ప్రక్రియ తీవ్ర అలస్యమవడంతో మృతుడి బంధువర్గీయుల రోధనలతో ఆ పరిసరాలు విచారవదనాలుతో కనిపించాయి. ప్రత్తిపాడు సిఐ కూడా సంఘటన ప్రాంతానికి చేరుకున్నారు

## విశాఖ జిల్లా జనసేన పార్టీ రూరల్ కమీటీ నియామకం

**పాయకరావుపేట, జనస్వరం** : జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మండలంలోని పాల్తేరు గ్రామానికి చెందిన దేవవరపు రఘు, కార్యదర్శిగా సీతారాంపురం గ్రామానికి చెందిన సర్పంచ్ పక్కుర్తి కృష్ణ,సంయుక్త కార్యదర్శిగా గుంటపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ పల్లి దుర్గారావు నియమితులయ్యారు. జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ నియమించినట్లు ఉమ్మడి విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు పార్టీ ప్రకటనలో తెలిపారు. దేవవరపు రఘు, పల్లి దుర్గారావు మాట్లాడుతూ జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ , జిల్లా అధ్యక్షులు పంచికల రమేష్ బాబుకి, నియోజవర్గ సీనియర్ నాయకులు, ఇంచార్జ్ గెడ్డం బుజ్జి, మాకిచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, 2024 ఎన్నికల్లో నియోజకవర్గంలో జనసేన పార్టీ జెండా ప్రజల్లోకి మరింత చేరి విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. వీరికి పలువురు జనసేన నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

## ఘనంగా మంగళ్ విద్యాలయంలో క్రీడల పోటీలు

రేణిగుంట (జనస్వరం) : చిత్తూరు జిల్లా, పూతలపట్టు మండలం, పేటమిట్ట మంగళ్ విద్యాలయంలో 15వ తేది మరియు 16 వతేదీలలో క్రీడల పోటీ నిర్వహణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అమర రాజా వ్యవస్థాపకులైన డాక్టర్ గల్లా రామచంద్ర నాయుడు పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ ఆటలు శారీరక మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని తెలియజేశారు. ఈ ఆటల పోటీలలో సీబీఎస్ఈ పాఠశాలలు అయిన అమర రాజా విద్యాసంస్థలు మరియు బివి రెడ్డి, విజయం, పిఇఎస్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో ప్రతిభ కనపరచిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో అమర రాజా విద్యాసంస్థల సెక్రటరీ ఆర్ సతీష్ , మరియు మంగళ్ విద్యాలయం ప్రిన్సిపాల్ జి ధనంజయ నాయుడు , విద్యార్థినీ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీని ఇంటికి పంపటం ఖాయం



**విజయవాడ, డిసెంబర్ 16** : జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి, నగర అధ్యక్షులు, పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్ పోతిన వెంకట మహేష్ ఆదేశాల మేరకు స్థానిక 40వ డివిజన్ పరిధిలో జనసేన పార్టీ చేనేత విభాగ రాష్ట్ర కార్యదర్శి, న్యాయవాది ఎం. హనుమాన్ ఆధ్వర్యంలో ఇంటింటికి రాబోయే మన జనసేన టీడీపీ ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరిగి వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలన గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో శ్యాంసుందర్, బొప్పన సామ్సన్, నూకరాజు, షేక్ హుస్సేన్, అశోక్, బాకీ ఫణీంద్, హరి ప్రసాద్, నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

# జనసేనతో మేము సైతం కార్యక్రమం



**విజయవాడ, డిసెంబర్ 16** : క్రిస్మస్, నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ రూపొందించిన స్టిక్కర్లను జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయవాడ నగర అధ్యక్షులు పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన మహేష్ చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ స్టిక్కర్లను ఆటోలకు అంటించి పోతన మహేష్ చేతుల మీదుగా జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు వల్లంశెట్టి రాజు, మదన్ కుమార్ లు మాట్లాడుతూ జనసేన పార్టీ గెలుపునకు పోతిన మహేష్ తో మేము సైతం నడుస్తామని, ఆయన విజయానికి కృషి చేస్తామని తెలియజేశారు.

# మదనపల్లిలో 35 రోజు జనసేన ఇంటింటా ప్రచారం



**మదనపల్లి ( జనస్వరం )** : 35 రోజు ప్రచారంలో భాగంగా కోళ్ల బైలు పంచాయతీ,బాబు కాలనీలోని ప్రాంతాల్లో తెలుగుదేశం జనసేన ఉమ్మడిగా ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం జనసేన పార్టీ సీనియర్ నాయకులు శ్రీరామ రామాంజనేయులు ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీమతి దారం అనిత ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ వీర మహిళ మల్లికా జనసైనికులు తుపాకుల ధరణి, రాయల్ ఆకుల శంకర, కోటకొండ చంద్రశేఖర్, తక్కోళ్ల శివ, యాసిన్, సోను, కోనేటి శ్రీనివాసులు,షేక్ బహదూర్ జనసేన నాయకులు తెలుగుదేశం కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 30 కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందించిన పి.ఎస్.ఎన్. మూర్తి



**పిఠాపురం ( జనస్వరం )** : పిఠాపురం ఆధునిక పట్టణంగా తయారు చెయ్యాలనే దృఢసంకల్పంతో జనసేన ఇంచార్జ్ ఉదయ్ ఉన్నారు. జనసేన గెలుపుతో పిఠాపురం పేదరికం నిర్మూలన చేస్తారని పి.ఎస్. ఎన్. మూర్తి టీమ్ అన్నారు. వారు మాట్లాడుతూ అలుపు ఎరగని సేవ పార్టీకి ఎంతో తోడ్పడుతుందని అన్నారు. పిఠాపురం 14 వ వార్డులో పర్యటన వీరబాబు ఆధ్వర్యంలో పి. ఎస్. ఎన్. మూర్తి టీమ్ 30 మందికి నిత్యావసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో పిండి శ్రీను, కర్రి కాశీ, పెంకే జగదీష్, కోలా దుర్గాదేవి, నామ శ్రీకాంత్, వేణం సత్యం, వేణం త్రిమూర్తులు, వేణం సురేష్, జనసేన నాయకులు, వీర మహిళలు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# బొబ్బిలిలో అంగన్వాడీలకు మద్దతు తెలిపిన జనసేన



**బొబ్బిలి ( జనస్వరం )** : జనసేన పార్టీ ఇంచార్జి గిరడ అప్పలస్వామిఅదేశాలు మేరకు బొబ్బిలిలో అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మెకు జనసేననేతలు మద్దతు తెలిపారు. అంగన్వాడీ ఉద్యోగులకు జనసేన పార్టీ తరఫున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్బంగా పారది జనసేన ఎంపీటీసీ అభ్యర్థి బంటుపల్లి దివ్య మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేసారు. రానున్న ఎన్నికలలో జనసేన ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఇంకో 3 నెలలులో మీ సమస్యలన్నింటికి పరిస్కారం దొరుకుతుందని తెలిపారు. ఈ సమ్మెలో జనసేన నాయకులు లంక రమేష్, బెల్లాన శ్రీను, పొట్నూరు జన వీరమహిళలు, లక్ష్మి, వరలక్ష్మి, బుజ్జి, హేమ, గీత, స్వాతి, భారతి, గౌరీ, రమ, అశ్విని, నీలిమ, శోభ మరియు దేవి పాల్గొని మద్దతు తెలిపారు.

# ఇంటింటికి పథకం పేరుతో వెన్ను పోటు పొడిచారు



**విజయవాడ, డిసెంబర్ 16** : ఇంటింటికి రాబోయే మన జనసేన టీడీపీ ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా 34వ డివిజన్ లో అధ్యక్షులు ఆకుల రవిశంకర్, డివిజన్ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఖుద్దూస్ నగర్ నక్షత్ర బిల్డింగ్ పరిసర ప్రాంతాల్లో నుంచి ఆరంభించి పలు ప్రాంతంలో పర్యటిస్తూ ప్రజలను కలుస్తూ సమస్యలను జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ 34వ డివిజన్లో ఇంటింటికి రాబోయే మన జనసేన టీడీపీ ప్రభుత్వ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఇంటింటికి పథకం కాదు ఇంటింటికి 15 రకాల పన్ను పోట్లు విధించిన సీఎం జగన్నని, ప్రజలకు ఇచ్చిన పథకాల డబ్బు మొత్తం ప్రజల దగ్గర నుంచే పన్నుల రూపంలో సీఎం జగన్ ముక్కు పిండి వసూలు చేస్తున్నారని తెలియజేశారు. ఏ పథకం అమలు చేసిన ఆ పథకానికి ఒక కొత్త రకం పన్నుని ప్రజలపై విధించరన్నారు. జగన్ పన్నులతో వేస్తున్న వెన్నుపోట్ల నుంచి రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం తప్పించుకోలేకపోయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాయిస్ ఆఫ్ మాల మహానాడు అధ్యక్షులు శ్యామ్, తంబి, అల్లం రమేష్, పాలేటి మోహన్రావు, ప్రశాంత్, వెన్న శివశంకర్, బట్ట సాయికుమార్, పాల రజిని, లకసం శ్యాం ప్రసాద్, మారాజు రమణ, దాసరి నాగరాజు, పిల్ల రవి, శివ, డివిజన్ కమిటీ సభ్యులు , వాయిస్ ఆఫ్ మాల మహానాడు కమిటీ సభ్యులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## నాగబాబును మర్యాదపూర్వకంగా కలిసిన అక్కల రామ మోహన రావు (గాంధీ)



**మంగళగిరి, డిసెంబర్ 16** : జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కొణిదెల నాగేంద్ర బాబు (నాగబాబు)ను పార్టీ మైలవరం ఇంఛార్జి అక్కల రామ మోహన రావు (గాంధీ) మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ రాజకీయం వ్యవహారాలు, స్థానిక సమస్యలు గురించి మాట్లాడి, నియోజకవర్గంలో పర్యటన గురించి చర్చించినట్లు తెలిపారు.

# ఒంగోలులో నిర్విరామంగా సాగుతున్న జనచైతన్య యాత్ర



**ప్రకాశం ( జనస్వరం )** : స్థానిక నాయకులు నరసింహారావు, రాజేంద్ర ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను తెలుసుకోవడంలో భాగంగా జనచైతన్య యాత్ర 63వ రోజు ఒంగోలులోని 9వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ లో పర్యటించి ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ అడుగడుగునా వారి సమస్యలను జన చైతన్య యాత్ర బృందానికి తెలియజేసిన ఇందిరమ్మ కాలనీ వాసులు, కనీసం కాలువలు, రోడ్లు కూడా మా ప్రాంతంలో లేవని ఎంతమందిని అడిగినా చేస్తామని హామీ ఇస్తారే తప్ప ఎలక్షన్స్ తర్వాత చేసిన పాపాలు పోలేదని అన్నారు. సాయంత్రం అయిందంటే దోమల బెడదతో నాన్న ఇబ్బందులు పడుతున్నామని, కచ్చితంగా ఈసారి జనసేన పార్టీకి అండగా నిలుస్తామని కళ్యాణ్ గారి నాయకత్వాన్ని బలపరుస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కళ్యాణ్ ముత్యాల, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శి గోవింద్ కోమలి, ఒంగోలు నగర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి ఆకుపాటి ఉష, వీర మహిళ మాదాసు సాయి నాయుడు మరియు జనసేన నాయకులు చెన్ను నరేష్, ఉంగరాల వాసు, యాదల సుధీర్, సాయి, రవీంద్ర, భరత్, తాటిపత్రి జాన్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వంలో పబ్లిసిటీ ఎక్కువ ఆర్భాటాలు తక్కువ



**సిద్ధవటం ( జనస్వరం )** : ఉప్పరపల్లిగ్రామపంచాయతీలోచేనేత కార్మికుల మగ్గాల వద్దకు వెళ్లి కార్మికుల సమస్యలు వారి బాధలు వింటూ ఉంటే చాలా ఘోరంగా ఉన్నాయని వైయస్సార్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేనేత కార్మికులకు అప్పులు ఎక్కువ పోయాయని రాజంపేట జనసేన పార్టీ నాయకులు యల్లటూరి శ్రీనివాసరాజు అన్నారు. పట్టు విపరీతంగా పెరిగిపోయిందని దానివల్ల కార్మికుల పోషణ బరువైపోయిందని చేనేత కార్మికులకు అందించే24 వేల రూపాయల్లో కేంద్ర ప్రభుత్వం వాటా 12 వేల రూపాయలు అందిస్తున్నారని వైసీపీ ప్రభుత్వం 24 వేల రూపాయలు అందిస్తున్నామని పబ్లిసిటీ చేసుకుంటుందని అన్నారు. మా పార్టీ అధికారంలో లేకున్నా ఎన్నో సేవా కార్యక్రమాలు మరియు రైతు కుటుంబాలకు ఆదుకుంటున్నామని రాజంపేట జనసేన పార్టీ నాయకులు శ్రీనివాస రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు శివరామరాజు జనసేన వీర మహిళలు, లీగల్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సుబ్బరాయుడు రాష్ట్ర చేనేత వికాస విభాగం రాష్ట్ర కార్యదర్శి రాటాల రామయ్య, హరి రాయల్, రాజేష్, పసుపులేటి కళ్యాణ్, ఆవుల నాగరాజు, నాగసుబ్బయ్య, అయ్యవారయ్య చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# అంగన్వాడి టీచర్ల, హెల్పర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**ఆళ్ళగడ్డ ( జనస్వరం )** : ఆళ్ళగడ్డ పట్టణంలో ఎమ్మార్వో ఆఫీస్ నందు ఐదవ రోజు జరుగుతున్న అంగన్వాడి టీచర్ల నిరవధిక సమ్మెకు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు ఆళ్ళగడ్డ నియోజకవర్గం జనసేన నాయకులు ఇరిగేల రాంపుల్లారెడ్డి, ఆళ్ళగడ్డ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య, ఇరిగేల సూర్యనారాయణ రెడ్డి, ఇరిగేలా విశ్వనాథరెడ్డి అంగన్వాడి టీచర్ల, ఆయాల నిరవధిక సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపారు. అనంతరం ఇరిగేల రాంపుల్లారెడ్డి, మైలేరి మల్లయ్య మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడి కార్యకర్తల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కారించాలని కోరారు. ఈ రాష్ట్రంలో పసి పిల్లల దగ్గర నుండి పండు ముసలి వాళ్ళ నోరు దగ్గర అన్నమును లాక్కొని వెళ్లే వ్యక్తి ఈ జగన్మోహన్ రెడ్డి అని తెలియజేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్రలో పక్క రాష్ట్రాల కంటే వెయ్యి రూపాయలు ఎక్కువ ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత పక్క రాష్ట్రాల్లో ఇస్తున్నటువంటి వేతనాల కంటే తక్కువ ఇవ్వటాన్ని మాట ఇచ్చి మడమ చెప్పడం కాదని ప్రశ్నించారు. అంగన్వాడి టీచర్ల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు వారి దీక్షలకు ఆళ్ళగడ్డ జనసేన పార్టీ తరఫున మద్దతుగా ఉంటామని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి జీతాలు సరిపోక సొంత డబ్బులు ఖర్చు పెట్టి పనిచేస్తున్నారని, రాష్ట్రవ్యాప్తంగా వాడి టీచర్లు హెల్పర్లు 1,20,000 మంది ఉన్నారని వారందరి ఉసురు జగన్మోహన్ రెడ్డి గారికి తగులుతుందని సూచించారు. 2019లో జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉండి పాదయాత్ర చేస్తూ అంగన్వాడి వర్కర్లకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలి లేని పక్షంలో జనసేన పార్టీ తరఫున ఈ ఉద్యమం తీవ్రస్థాయిలో జరుగుతుందని, రాబోవు 2024 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన, టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది మీ డిమాండ్లన్నీ పరిష్కరించే విధంగా కృషి చేస్తాం అని అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్లకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పెసరాయి చాంద్ భాషా, సజ్జల నాగేంద్ర, మహబూబ్ దౌల, మాబుహుస్సేన్, రామకృష్ణ, బాలయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ స్వరాజ్యమే జెఎస్పీ, తెదేపా లక్ష్యం : స్రవంతి రెడ్డి



**గంగాధర నెల్లూరు ( జనస్వరం )** : కార్వేటి నగరం మండలం, కొల్లాగుంట పంచాయతీ, కొల్లాగుంట గ్రామంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనం కోసం జనసేన కార్యక్రమం (భవిష్యత్తు గ్యారెంటీ) జరిగింది. ఈ కార్యక్రమానికి జనసేన ఇన్చార్జ్ మరియు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ యుగంధర్ పొన్న సతీమణి స్రవంతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్రవంతి రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా జనసేన తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందని తెలిపారు. అందని ద్రాక్ష పండులా మిగిలిపోయిన గ్రామ అభివృద్ధిని అధికారంలోకి వచ్చిన వెంటనే మేము దగ్గరుండి గ్రామాల అభివృద్ధికి పాటు పడతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భముగా కొల్లాగుంట గ్రామాన్ని మొదటి విడతలోనే ఆదర్శ గ్రామం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఇంకా ఈ గ్రామంలో మురుగునీటి వ్యవస్థను లేదని, మంచి రోడ్డు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నీళ్లంతా రోడ్ల మీదనే నిలిచిపోయి, గ్రామస్తులందరూ కూడా ఇబ్బంది పడుతున్నారని తెలియజేశారు. ఇలాంటి ఇబ్బందికర పరిస్థితులు లేకుండా గ్రామంలో సర్వరంగ సమగ్రాభివృద్ధి సాధిస్తామని తెలిపారు. నియోజకవర్గంలో జనసేన తెలుగుదేశం పార్టీలకు ఒక అవకాశం ఇవ్వాలని, నియోజకవర్గాన్ని మూడవ అతిపెద్ద నియోజకవర్గంగా తీసుకొస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శోభన్ బాబు, మండల ఉపాధ్యక్షులు సెల్వి, నియోజకవర్గ కార్యదర్శి రాఘవ, నరేష్ , కార్వేటి నగరం మండలం బూత్ కన్వీనర్ సురేష్ రెడ్డి, కాపు యువసేన కార్వేటినగరం మండల అధ్యక్షులు వెంకటేష్, పాలసముద్రం మండల అధ్యక్షులు లతీష్, కొట్టార్వేడు గ్రామపంచాయతీ అధ్యక్షులు వినోద్, జనసేన పార్టీ నాయకులు,రుద్ర, అజిత్, వడివెల్, గజేంద్ర పాల్గొన్నారు.

# అంగన్వాడీ వర్కర్ల న్యాయ పరమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలి



**శింగనమల ( జనస్వరం )** : శింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రం మండల తహాశీల్దార్ కార్యాలయం ఎదురుగా సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో వారి ప్రదాన డిమాండ్ల అమలుకోసం నిరవరధిక సమ్మె కార్యక్రమాన్ని చేపట్టారు. వీరికి శింగనమల జనసేన పార్టీ తరపున ఇంచార్జ్ సాకే మురలీకృష్ణ పాల్గొని దీక్షకు సంఘీభావం తెలిపారు. .అనంతరం ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని మహిళలని చూడకుండా వారి న్యాయ బద్దమైన డిమాండ్లను అమలు చేయకుండా అంగన్వాడీ వర్కర్లను రోడ్డుమీదకి లాగారు. శాంతియుతంగా సమ్మె చేస్తున్న వర్కర్లను పిలిపించి చర్చలు చేసి సమస్య పరిష్కారం చెయ్యకుండా వలంటీర్లను సెంటర్లను బీగాలు పగలగొట్టి రౌడీఇజం చేసే దౌర్భాగ్య పరిస్థితిలో ఉందన్నారు. ఈ జగన్రెడ్డి ప్రభుత్వం అదేవిధంగా కారోనా వంటి విపత్కర పరిస్థితులలో తమ ప్రాణాలను పణంగా పెట్టి అంగన్వాడీ వర్కర్లు ప్రజారోగ్యం కోసం కృషి చేశారని ప్రభుత్వం వారి న్యాయ బద్దమైన డిమాండ్లు అయిన కనీస పనికి కనీస వేతనం ఇవ్వాలని అంగన్వాడీ వర్కర్ల కోసం ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5లక్షలు ఇవ్వాలని అదేవిధంగా రిటైర్మెంట్ తర్వాత వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని 10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. 10రకాల డిమాండ్లను వైకాపా ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని జనసేన పార్టీ తరపున ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అలాగే తన పాదయాత్రలో పక్క రాష్ట్రం లో కన్నా వెయ్యి రూపాయలు ఎక్కువ వేతనం ఇస్తానని చెప్పి ఈ రోజు మాట తప్పి మడమ తిప్పదని చెప్పారు. వారి న్యాయమైన డిమాండ్స్ ను మానవతతో తీర్చలని లేదంటే త్వరలోనే జనసెన టీడీపీ అధ్వర్యంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని అప్పుడు వారి న్యాయమైన డిమాండ్స్ తీరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చొప్ప చంద్ర , మండల కన్వీనర్ ఎర్రిస్వామి, మండల ప్రధాన కార్యదర్శి అరటి తాహిర్, మండల నాయకులు విశ్వనాథ్, రమేష్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# జగన్ ఇదేనా మీ సంస్కారం : గురాన అయ్యలు



**విజయనగరం ( జనస్వరం )** : ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్న జగన్ మోహన్ రెడ్డి వ్యక్తిగతంగా అత్యంత నీచమైన స్థాయికి దిగజారి మాట్లాడటం సరికాదని జనసేన నేత గురాన అయ్యలు అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పై జగన్ వ్యాఖ్యలు ఆయన అసహనానికి నిదర్శనమన్నారు. తెలంగాణ ఎన్నికల్లో జనసేన పార్టీకి బర్రెలక్క కంటే తక్కువ ఓట్లు వచ్చాయంటూ సీఎం జగన్ వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటు అన్నారు. 2014లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీకి నోటా కంటే 56 స్థానాల్లో తక్కువ ఓట్లు వచ్చాయని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలు రాళ్లతో కొట్టిన తీరు మర్చిపోయావా అంటూ జగన్‌ను ప్రశ్నించారు. ఇండిపెండెంట్‌గా నిలబడి పోటీ చేసే దమ్ము బర్రెలక్కకైనా ఉంది కానీ.. తెలంగాణలో పోటీ చేసే దమ్ము జగన్‌కు, వైసీపీకి లేదన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో గత ఎన్నికల్లో 175 స్థానాల్లో పోటీ చేసిన అభ్యర్థులతోనే 2024 ఎన్నికలకు వచ్చే సత్తా వుందా అని జగన్ కి సవాల్ చేశారు. శ్రీకాకుళం జిల్లాలోని ఉద్ధానం పరిసర ప్రాంతాల్లో కిడ్నీ సమస్యతో బాధపడుతున్న వారి కోసం జనసేన అధినేత పవన్ కల్యాణ్ గత కొన్ని సంవత్సరాలుగా ఉద్యమిస్తున్నారన్నారు. పవన్ కళ్యాణ్ వల్లనే ఉద్ధానం కిడ్నీ సమస్య పరిష్కారానికి కదలిక వచ్చిందన్నారు.. సమయం, సందర్భం లేకుండా నోటికి వచ్చిన్నట్లు ప్రతిపక్ష నేతలను కించపరుస్తూ మాట్లాడే ఇటువంటి ముఖ్యమంత్రి ఈ రాష్ట్రానికి ఉండటం చాలా దురదృష్టకరమన్నారు. ప్రభుత్వ సొమ్ముతో అధికారికంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో సిఎం జగన్మోహన్ రెడ్డి ప్రజలకు నాలుగు మంచి మాటలు చెబితే బాగుండేదన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు.

# సమ్మెకు మద్దతు తెలిపిన జనసేన నాయకులు

**ఎమ్మిగనూరు ( జనస్వరం )** : అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్, దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నారు. జనసేన నాయకులు పార్టీ తరుపున సంఘీభావం తెలపడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన నాయకులు కరణం రవి, రాహుల్ సాగర్, లు మాట్లాడుతూ... సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాడ్యుటి ఇవ్వాలని, గత ఆరు నెలల నుండి పెండింగ్లో పెట్టిన సెంటర్ అద్దెలు, టిఏ బిల్లులు తక్షణం చెల్లించాలని కోరారు. ఆయాల ప్రమోషన్లకు వయోపరిమితి 50 సంవత్సరాలకు పెంచి, రాజకీయ జోక్యాన్ని నివారించాలని, మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా గుర్తించి వేతనాలు, ప్రమోషన్లు కల్పించాలని, ఫేస్ రికగ్నైజేషన్ యాప్ రద్దు చేయాలని కోరారు. సర్వీసులో ఉండి చనిపోయిన అంగన్వాడీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, బీమా అమలు చేయాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించాలన్నారు. వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వానికి మొరపెట్టుకున్న ఏ సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చర్చల పేరుతో కాలయాపన తప్ప సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని అన్నారు.




Owned by : Sake Naresh (Chairman) - 9642067900, Managed by : Jammu Sai Kalyan (Managing Director) - 7013030690, Mahendra (Sub editor) - 9866140211 REGD NO : APTEL 16144, Mail Id : janaswaramnews@gmail.com Dr.no : 9-35-4A, Illipilli Narasimha Rao Street, Opp KBN College, Kothapeta, Vijayawada - 520001.